గణేశ్ ఉత్సవాలకు ఏర్పాట్లు

ఉత్సవ కమిటీ సభ్యులతో ట్రై కమిషనరేట్ల సీపీల సమావేశం

సిటీబ్యూరో, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): గణేశ్ నవరాత్రులు సమీపిస్తున్న నేపథ్యంలో ట్రై కమిషనరేట్ల పోలీసులు భద్రతా ఏర్పాట్లను ముమ్మరం చేశారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనర్లు ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులు ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా రాచకొండ సీపీ సుధీర్‌బాబు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గణేశ్ విగ్రహాల ఏర్పాటు, నిమజ్జనం తదితర కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీపీ సుధీర్‌బాబు తెలిపారు. గణేశ్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మండపాలలో అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వినాయక చవితి వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని సీపీ సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని, ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగేలా కృషి చేయాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. గణేశ్ మండపాలలో డీజేలకు అనుమతి లేదని, ప్రతి మండపంలో 24 గంటలూ వాలంటీర్లు ఉండేలా చూడాలని, రాత్రి సమయంలో కనీసం ముగ్గురు సభ్యులు మండపంలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే మండపాలలో క్యూలైన్‌లను ఏర్పాటు చేయాలని, ఉత్సవాలు ముగిసే వరకు మండపంతో పాటు పరిసర ప్రాంతాల్లో తాత్కాలికంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులకు సంబంధించిన పేర్లు, ఫోన్ నంబర్ తదితర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను మండపాల వద్ద ఏర్పాటు చేయాలన్నారు.

మానవ అక్రమ రవాణా నిరోధానికి కృషి

అక్రమార్కులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు: మంత్రి సీతక్క

అక్రమ రవాణా నిరోధానికి వ్యూహాత్మక చర్యలు : డీజీపీ

సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క, చిత్రంలో డీజీపీ జితేందర్, ఇతర అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): మానవ అక్రమ రవాణా నిరోధానికి రాష్ట్ర ప్రభుత్వం సమష్టిగా కృషి చేస్తున్నదని మంత్రి సీతక్క తెలిపారు. ఈ తరహా నేరాల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిరోధానికి చేపట్టిన సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇట్లాంటి సకల నేరాలకు మాదక ద్రవ్యాల వినియోగమే కారణమని సీతక్క చెప్పారు. మానవులతో వ్యాపారం చేయడం, వారి శరీరాలను ఉపయోగించుకోవడం, వెట్టి చాకిరీ చేయించడం ద్వారా సంపద సృష్టించుకోవాలనుకోవడం మంచిది కాదన్నారు. నేరం జరిగిన వెంటనే బాధితులకు సత్వర న్యాయం చేయడంతో పాటు.. నిందితులకు త్వరగా శిక్షలు పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. పేదరికం, వెట్టిచాకిరీని ఆసరాగా చేసుకొని కూలీలను, మహిళలను, పిల్లలను అక్రమంగా రవాణా చేస్తున్నారని, దాని చుట్టూ అల్లుకున్న ఆర్థిక మూలాలను పోలీసులు ఛేదించాలన్నారు. కోల్‌కతాలో ఓ డాక్టర్‌కు భద్రత లేకపోతే.. ఇంకా మహిళలకు భద్రత ఎక్కడుందని సీతక్క ప్రశ్నించారు. పురుషుల ఆలోచనా విధానం మారినప్పుడే మహిళలు అన్ని రంగాల్లో సమానంగా రాణించగలుగుతారని తెలిపారు. ఈ అక్రమ రవాణాల్లో పాల్గొంటున్న వారు ఎంతటివారైనా పోలీసులు వదిలిపెట్టొద్దని కోరారు. అలాగే, డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుడిసెల్లో బతికే ఆడబిడ్డకు కూడా పోలీసులు రక్షణ కల్పిస్తారనే భరోసా కలుగాలని సీతక్క ఆకాంక్షించారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాను అడ్డుకునేందుకు వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫికింగ్‌ను ఎదుర్కోవడంలో మీడియా పాత్రను వివరించారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీ శిఖాగోయెల్ మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా సామూహిక చర్యకు శక్తినిచ్చే వ్యూహాలను అన్వేషించాల్సిన అవసరాన్ని చెప్పారు. క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డేనియల్ అజోయ్ వర్గీస్, రాష్ట్ర పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిస్ట్, సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి, డీఐజీ రెమా రాజేశ్వరి, ఐఏఎస్ దివ్య దేవరాజన్, పద్మశ్రీ అవార్డు గ్రహిత సునీతా కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు. 15 మంది గెస్ట్ స్పీకర్స్‌తో పాటు దేశ నలుమూలల నుంచి 225 మంది అతిథులు పాల్గొన్నారు.

కోకాపేటలో వర్షంతో జలమయమైన రహదారి.. ఇబ్బంది పడుతున్న వాహనదారులు

చిలకానగర్‌లో గుంతలమయంగా మారిన రహదారి.. ముందుకుసాగలేక ఇబ్బంది పడుతున్న వాహనదారులు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ శ్రీనివాస్

పిస్టల్‌తో బెదిరించి దోపిడీలు

ఇద్దరి అరెస్టు.. సొత్తు స్వాధీనం

వివరాలు వెల్లడించిన డీసీపీ శ్రీనివాస్

బండ్లగూడ, ఆగస్టు 29: పిస్టల్‌తో బెదిరించి, దారి దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్దనుంచి కంట్రీమేడ్ రివాల్వర్, ఒక బుల్లెట్, బైక్, నగదు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. బీహార్‌కు చెందిన మహ్మద్ ముజాహిద్దీన్ అలాం, మహ్మద్ దిల్‌బార్, మహ్మద్ షానవాజ్ ఒక ముఠాగా ఏర్పడి, దారి దోపిడీలకు పాల్పడుతున్నారు. ఈ నెల 22న రాజేంద్రనగర్ జనచైతన్య అపార్ట్‌మెంట్ వద్ద ఒక వ్యక్తిని కత్తితో బెదిరించి రూ. 11 వేలు దోచుకున్నారు. మరో కేసులో బండ్లగూడకు చెందిన ఓ వ్యక్తిని కిస్మత్‌పూర్ బ్రిడ్జి వద్ద అడ్డగించి పిస్టల్‌తో బెదిరించి ఒక సెల్‌ఫోన్, రూ.200 నగదు దోచుకుపోయారు. ఈ రెండు కేసుల్లో ఇద్దరిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడు మహ్మద్ షానవాజ్ పరారీలో ఉన్నాడు.

బుద్వేల్‌లో జరిగిన దొంగతనంలో..

బుద్వేల్ గ్రామానికి చెందిన బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి నాగర్‌కర్నూల్‌లో జరిగిన పెండ్లికి వెళ్లారు. తిరిగి వచ్చి చూడగా.. ఇంటికి వేసిన తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా.. ఆరు తులాల బంగారం,16 తులాల వెండి, రెండు లక్షల 40 వేల నగదును దొంగలు ఎత్తుకెళ్లినట్టు గుర్తించారు. అనంతరం ఇంటి యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో బాలాపూర్‌కు చెందిన సయ్యద్ ఖాజా అలీ ప్రధాన నిందితుడని, ఇద్దరు మైనర్లతో కలిసి దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు సయ్యద్ ఖాజా పరారీలో ఉన్నట్లు డీసీపీ వెల్లడించారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

సిటీబ్యూరో, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షతన గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతి కార్యక్రమం జరిగింది. వ్యవహారిక భాష కోసమై తన జీవితమంతా గిడుగు రామ్మూర్తి ధారబోశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దార్ల వెంకటేశ్వర రావు, ఆచార్య గోన నాయక్, ఆచార్య హరిజారాణి, ఆచార్య త్రివేణి, డాక్టర్ భూక్య తిరుపతి, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ బాశెట్టి లతా, పరిశోధక విద్యార్థులు పాల్గొని గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

బస్సులు, మెట్రో బోగీలు పెంచాలి

సీఎంకు తమ్మినేని లేఖ

హైదరాబాద్, ఆగస్టు 29(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ప్రజా రవాణాను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి పథకంతో పెరిగిన ఆక్యుపెన్సీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. పెరిగిన ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా మెట్రో రైళ్లలో బోగీల సంఖ్యను పెంచాలని కోరుతూ ఆయన గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల ప్రభుత్వం దాదాపు 100 బస్సులు పెంచినప్పటికీ అవన్నీ ఉచిత ప్రయాణానికి ఉపయోగపడని డీలక్స్, మెట్రో డీలక్స్ బస్సులని ఆయన లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ప్రజారవాణాను మెరుగుపర్చేందుకు బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. రద్దీ సమయాల్లో మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని బోగీల సంఖ్యను ఆరుకు పెంచాలని తమ్మినేని విజ్ఞప్తి చేశారు. పేదలకు సరసమైన ధరకు ప్రయాణాన్ని అందించే ఎంఎంటీఎస్ రైలు సేవలను ఇష్టారాజ్యంగా రద్దు చేశారని, వెంటనే వాటిని పునరుద్ధరించాలని, ఎంఎంటీఎస్ రెండో దశ రైళ్లను వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు.

మెట్రో పార్కింగ్ చార్జీల వసూళ్లు నిలిపివేయాలి

ఉప్పల్: మెట్రో ప్రయాణికులకు పార్కింగ్ సౌకర్యాన్ని ఉచితంగా కల్పించాలని యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ చేపట్టారు. ఉప్పల్‌లోని నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలో పార్కింగ్ వద్ద ప్రయాణికులతో సంతకాల సేకరణ నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్ మాట్లాడుతూ.. మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మెట్రోవారిదేనన్నారు. కార్యక్రమంలో టి.సత్యప్రసాద్, శేఖర్, గిరిబాబు, రాజ్‌కుమార్, రవి, మాజీద్ అలీఖాన్, కల్యాణ్, అనిల్ కుమార్, రవికుమార్, ఎస్.కృష్ణ మనోహార్, జావిద్, వెంకన్న పాల్గొన్నారు.

బాసరేగడి ఆర్ఎంసీపై సర్వే

మేడ్చల్: గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాసరేగడిలో ఉన్న కామాక్షి రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్ నిర్వహణపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో మున్సిపాలిటీ, రెవెన్యూ, పరిశ్రమలు, గనుల శాఖ అధికారులు గురువారం ఉమ్మడిగా సర్వే నిర్వహించాయి. ఈ సందర్భంగా అధికారులు ఆర్ఎంసీ అంతటా పర్యటించారు. నిర్వాహకులతో మాట్లాడారు. వారి వద్ద ఉన్న అనుమతి పత్రాలను పరిశీలించారు. మున్సిపాలిటీ ఇచ్చిన నోటీసు మేరకు అనుమతి లేకుండా నిర్మించిన షెడ్‌ను నిర్వాహకులే స్వచ్ఛందంగా తొలగించినట్టు గుర్తించారు. ఈ సర్వేలో మున్సిపాలిటీ కమిషనర్ స్వామితో పాటు రెవెన్యూ శాఖ నుంచి సర్వేయర్, గనుల శాఖ నుంచి ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు. కాగా, కామాక్షి రెడీ మిక్స్ నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారమే ఆర్ఎంసీ నిర్వహిస్తున్నామని ప్రణవ్ గౌడ్, మనీష్ గౌడ్ తెలిపారు. కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి సీఎఫ్‌వో (కన్సర్డ్ ఫర్ ఆపరేషన్)ను పొందామన్నారు. అలాగే, జీఎస్‌టీ, పరిశ్రమల శాఖ, కార్మికశాఖ, గనుల శాఖ నుంచి అనుమతులు పొందామని, నాలా పన్ను చెల్లించామని తెలిపారు. తమ వద్దనున్న అనుమతి పత్రాలను సర్వేకు వచ్చిన అధికారులకు చూపించామని తెలిపారు.

నరేశ్‌ను తప్పించారా.. తప్పించుకున్నాడా!

గాలిలో నాటు తుపాకీ కాల్పులపై కలకలం

అనుమతిలేని తుపాకీ వాడకంపై అనుమానాలు

నరేశ్‌కు బదులు పోలీసుల ఎదుట లొంగిపోయిన శివ..!

జీడిమెట్ల పోలీసుల పనితీరుపై అనేక ప్రశ్నలు

నరేశ్‌ను పట్టుకుంటామంటున్న పోలీసులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 29 : గాజులరామారంలో రెండు రోజుల కిందట తుపాకీతో గాలిలో కాల్పులు జరిపిన ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మంగళవారం అర్ధరాత్రి గాజుల రామారంలోని ఎల్ఎన్ బార్ వద్ద ఓ మహిళ ద్విచక్ర వాహనంలో పెట్రోల్ అయిపోయింది. ఇతర వాహనంలోనుంచి పెట్రోల్ తీస్తుండగా.. బార్‌లో పనిచేసే సిబ్బంది గమనించి వారిపై దాడి చేశారు. దీంతో మల్లంపేటకు చెందిన రియాల్టర్ నరేశ్, తన అనుచరులతో కలిసి అక్కడికి వచ్చి నాటు తుపాకీతో గాలిలో మూడు రౌండ్ల కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో అదేరోజు రాత్రి ఇరువర్గాలు జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. పోలీసులు వారికి నచ్చజెప్పి పంపించారే తప్పా.. నరేశ్ తుపాకీ వాడకం పట్ల ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ఘటనపై మీడియాలో కథనాలు రావడంతో స్పందించిన పోలీసులు.. నరేశ్ తప్పించుకున్నాడని చెప్పడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వ్యక్తి అనుమతిలేని తుపాకీ వినియోగించడంతో పాటు కాల్పులు జరిపిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టకుండా.. కేసును తప్పదోవ పట్టించే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా.. నరేశ్ స్నేహితుడైన శివ నాటు తుపాకీతో గురువారం పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోవడం ప్రశ్నార్థకంగా మారింది. నరేశ్ గాలిలో మూడు రౌండ్ల కాల్పులు జరిపాడని ఘటన జరిగిన రోజు పోలీసులు చెప్పారు. తాజాగా, నరేశ్‌కు బదులుగా శివ తానే కాల్పులు జరిపానంటూ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. ఇప్పటి వరకు నరేశ్ పోలీసులకు చిక్కకుండా పరారీలో ఉండటం గమనార్హం. నాటు తుపాకీతో పాటు మూడు బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడు నరేశ్ కోసం గాలిస్తున్నామని పోలీసులు చెబుతున్నారు.

రియాల్టర్ నరేశ్

పలు వివాదాల్లో నరేశ్..

రియాల్టర్ నరేశ్ గతంలో కూడా భూతగాదాలు, ఇతర వ్యవహారాల్లో నాటు తుపాకీతో బెదిరింపులకు పాల్పడినట్టు స్థానికులు చెబుతున్నారు. అతడికి బీహారీ గ్యాంగ్‌లతో సైతం పరిచయాలు ఉన్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎలాంటి అనుమతి లేని నాటు తుపాకీతో రియాల్టర్ నరేశ్ గతంలో ఏయే ఘటనలకు పాల్పడ్డాడు.. తుపాకీ వాడాల్సిన అవసరం అతడికి ఏమున్నది.. అని పలువురు మాట్లాడుకోవడం వినిపించింది. పోలీసుల వద్దకు వచ్చిన నరేశ్‌ను చాకచక్యంగా పంపడం.. ఆ తర్వాత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టడం వెనుక పోలీసులే కావాలని నరేశ్‌ను తప్పించారా..! లేదంటే నరేశ్ తప్పించుకున్నాడా.! అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై పోలీసులను ఆరా తీయగా.. నరేశ్ కోసం పలు పోలీసు బృందాలు గాలిస్తున్నాయని చెబుతున్నారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించండి

ముఖ్యమంత్రికి సీపీఐ వినతి

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే తెలంగాణ): సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సీపీఐ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేసింది. నాటి సాయుధ పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చడం ద్వారా అమరులను, చరిత్రను గౌరవించిన వారమవుతామని తెలిపింది. ఈ మేరకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించింది. వీరోచిత సాయుధ పోరాట చరిత్రను గుర్తించాలని, ఆ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ఏర్పడిందని వారు పేర్కొన్నారు. సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన రావి నారాయణ రెడ్డి, మగ్దూం మొహియొద్దీన్ , బద్దం ఎల్లారెడ్డిల విగ్రహాలను ట్యాంకుబండ్‌పై ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికే ట్యాంక్‌బండ్‌పై మగ్దూం మొహియొద్దీన్ విగ్రహం ఉన్నదని, అక్కడే ముగ్గురి విగ్రహాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, అమరులు దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీల విగ్రహాలను సరైన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం వివిధ ప్రజా సంఘాలతో కూడిన ప్రతినిధి బృందం కూడా సీఎంను కలిసి వివిధ సమస్యలపై ఆయనకు వినతి పత్రాలు సమర్పించింది.

యువకుడి దారుణ హత్య

మేడ్చల్, ఆగస్టు 29: యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. అమలాపురానికి చెందిన తాళ్లబత్తుల కల్యాణ్(26) కొంపల్లిలో నివాసముంటూ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో అతడు వినాయక్‌నగర్- 2లో ఉన్న ఓ ప్రైవేట్ హాస్టల్ సమీపంలో స్పృహ తప్పి పడిపోయాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్‌లో అతడిని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గతంలో కల్యాణ్ మేడ్చల్ పారిశ్రామికవాడలోని కేఎంపీ ఫుడ్స్ కంపెనీలో పని చేశాడని, ఆ సమయంలో వినాయక్- 2లో ఉన్న హాస్టల్‌లో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మేడ్చల్‌లో పనిచేసే సమయంలో గౌడవెల్లికి చెందిన ఓ యువకుడితో పరిచయం ఏర్పడినట్టు సమాచారం. అతడికి, కల్యాణ్‌కు డబ్బులు విషయంలో వివాదం ఉన్నట్టు తెలిసింది. ఈ విషయమై ఆ యువకుడు మరో ఇద్దరితో కలిసి కల్యాణ్‌పై దాడి చేయడంతో మృతి చెందినట్టు తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. అన్ని కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సాయంత్రం వేళ ప్యారడైజ్‌లో ట్రాఫిక్ జామ్‌తో బారులు తీరిన వాహనాలు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

TRAINING

★Boost your Career with Certified IT Trainers! We provide Software Training with Placement Assistance at ISAPI LEARN, Boduppal. Contact: 9059888044. NT-332526

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-332636

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-332623

OLD AGE HOME

★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE

★కలీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★షాద్‌నగర్ @ కేశంపేట్‌లో DTCP లేఔట్‌లో, ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 40 EMI పద్ధతిలో 75 గజాల ఓపెన్ ప్లాట్స్ కలవు. నెలకు 10 వేలు మాత్రమే. డైరెక్ట్ కంపెనీ ఆఫర్. సైట్ విజిట్ కొరకు: 9949695027. NT-331722

★ఔషపూర్ & కేపాల్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్‌తో HMDA ప్రాజెక్ట్, 70% బ్యాంకు లోన్‌తో కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్రదించండి: 9494810299. NT-339550

★Plot for Sale at Shadnagar, Mahabubnagar, Bhuthpur, Bhongir, HMDA, MUDA, DTCP and Farm Site's for Reasonable Price, EMI also available. Ph: 9392333567. NT-336704

★DTCP Layout @ Nandiwanaparthy (Yacharam) 10,299/- per Sq.yd.; YDTA Layout Yadagirigutta 9,299/- per Sq.yd. Call for more Details: 9553147826. NT-325791

PLOT FOR SALE

★రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని మస్కతి వెనుక 189 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సాగర్ హైవే నుండి జస్ట్ 1 కిలోమీటర్. Ph: 9703084403. NT-Raju

HMDA PLOTS

★ఔషపూర్ కేపాల్ ఎయిమ్స్ దగ్గరలో 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ లేఔట్ & 70% బ్యాంక్ లోన్ సౌకర్యంతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన మా HMDA ప్రాజెక్టులో ప్లాట్లు కొనే సువర్ణ అవకాశం. మొదటి 5 ప్లాట్ల బుకింగ్‌కు 5 గ్రాముల బంగారం ఉచితం. సంప్ర: శంకర్-9848028322. NT-336701

LAND FOR SALE

★ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 8 ఎకరాల భూమి, ఇల్లు గెస్ట్‌హౌసెస్ & రిసార్ట్స్ విల్లాలు కట్టుటకు అమ్మబడును. 9500108888. NT-326226

FARM HOUSE FOR SALE

★DTCP RERA Approved Layoutలో కస్టమర్ ఇండివిడ్యుయల్ ఫామ్‌హౌస్ 65 లాక్స్ మాత్రమే. Tinny హౌస్, స్విమ్మింగ్‌పూల్, మంత్లీ రెంటల్: 25,000rs. 6304274859. NT-339543

WANTED

jobs Apply Now!

★అర్జెంటుగా హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు కార్ డ్రైవర్స్ కావలెను. సంప్ర: 9392663777, 9246663777. NT-336703

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుట కొరకు స్త్రీ, పురుషులు, గృహిణులు, రిటైర్డ్, విఆర్ఎస్ మరియు ఎల్ఐసి వారు కావలెను. (పూర్తిరోజు), (కొంత సమయం). వయస్సుతోకానీ చదువుతోకానీ సంబంధం లేదు. అర్హత, అనుభవాన్నిబట్టి హోదా నిర్ణయించబడును. సంప్రదించండి: 8317650709. NT-336708

★రెడీమిక్స్ ప్లాంట్ కొరకు ఎలక్ట్రికల్ వర్క్స్ తెలిసిన 2-3 సంవత్సరాల అనుభవం వున్న ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్ కావలెను. అర్హత: ITI(Electrical), వర్క్ లొకేషన్: గండి మైసమ్మ, హైదరాబాద్. సంప్రదించగలరు: 8978192187. NT-36

CHANGE OF NAME

★I, KKERLA BHARATH, S/o. Kakkerla Ramesh, R/o. H.No. 8-95/102 Dwaraka Nagar Phase-2, Boduppal, Hyderabad, Telangana-500 039 have Changed My Name to KAKKERLA BHARATH for all future purposes. NT-11796

CHANGE OF NAME

★I, TANNEERU HARI PRASAD RAO, S/o. Tanneru Yellamanda, R/o. H.No. 4-9-518, Vinayaka Nagar Colony, Hayathnagar Hyd. Changed My Name as TANIRU HARI PRASAD RAO to TANNEERU HARI PRASAD RAO for all future purpose. NT-331732

★I, JAYA SARAD, R/o. A402, Mayflower Grande, Mallapur, Hyd-500 076, have Changed My Minor Daughter's Name from ANOUSHKA MANOJ RAMAWAT to ANOUSHKA RAMAWAT as per the Document. NT-331733

★I, KOMATI PADMAVATHI, D/o. Komati Shambaiah, R/o. H.No. 4-9-41/11SP, Aarvi Nilayam, Varadha Nagar, Road No. 8, Priyadarshini Colony, Hayathnagar, R.R. Dist., Telangana-501 505. After My Marriage with PALADI SRINIVAS I have Changed My Name as PALADI SRILATHA, W/o. Paladi Srinivas. NT-331755

★I. GARRE VN PRASANNA KUMARI, W/o. Alavala Srinivasa Suman, Flat B-503, Hallmark Springfield Apts., Road 16, Alkapoor Township, Hyderabad, Telangana-500 089, have Changed My Name from A.V.N. PRASANNA KUMARI to GARRE VN PRASANNA KUMARI, W/o. Alavala Srinivasa Suman for all purposes. NT-1249

★I, SHALINI, W/o. Rohit Sunger, R/o. Sneh Villa P 123 124P, Siva Sai Enclave,